క్లుప్తంగా

'బంగారం' పంపిణీ



మహబూబాబాద్ రూరల్: సమ్మక్క–సారలమ్మల స్ఫూర్తితో ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందింపజేస్తామని దళిత హిందూ పరిషత్ కార్యనిర్వాహక్ గౌర్రె చిట్టిబాబు అన్నారు. మేడారం సమ్మక్క–సారలమ్మల బంగారం, పసుపు కుంకుమలు శనివారం జిల్లా కేంద్రంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో వికాస తరంగిణి బాధ్యురాలు శ్రీలత, సునీత, సారంగపాణి, సనాతన మహిళా శక్తి జిల్లా అధ్యక్షురాలు సైలమ్మ, జిల్లా కార్యదర్శి లింగంపల్లి సుగుణ, నెమ్మది భారతమ్మ పాల్గొన్నారు.

గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా రాంబాబు



గూడూరు: మండలంలోని మర్రిమిట్ట శివారు తోటదస్రు తండాకు చెందిన గుగులోతు రాంబాబునాయక్‌ను బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తున్నట్లు శనివారం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కల్యాణ్‌నాయక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

కోకన్వీనర్‌గా హుస్సేన్‌నాయక్



కురవి: మండలంలోని నల్లెల్ల శివారు గాజతండా జీపీకి చెందిన యువ న్యాయవాది బానోత్ హుస్సేన్‌నాయక్‌ను బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర లీగల్ సెల్ కోకన్వీనర్‌గా నియమిస్తు రాష్ట్ర ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జె.కల్యాణ్‌నాయక్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

మహనీయుల జీవిత చరిత్రను తెలుసుకోవాలి



మహబూబాబాద్: ప్రపంచీకరణలో భాగంగా యువత మహనీయుల చరిత్రలను తెలుసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గిరిజన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపకుడు గుగులోత్ కిషన్‌నాయక్ అన్నారు. కలెక్టరేట్‌లో శనివారం మహనీయుల జీవిత చరిత్ర పుస్తకాలను అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పోకు అందజేశారు. కార్యక్రమంలో ఆనంద్‌కుమార్, సురుగు ఐలయ్య, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

టీసీసీ పరీక్షలు ప్రారంభం

మహబూబాబాద్ అర్బన్: టెక్నికల్ కోర్స్ సర్టిఫికెట్స్ (టీసీసీ) పరీక్షలు జిల్లాలో రెండు పరీక్ష కేంద్రాల్లో ప్రారంభమైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు, పరీక్షల విభాగం అధికారి మందుల శ్రీరాములు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ బాలికల పాఠశాలలో 390 మందికి 209 మంది హాజరు కాగా 181 మంది గైర్హాజరయ్యారు. ప్రభుత్వ బాలుర పాఠశాలలో 70 మందికి 54 మంది హాజరు కాగా 16 మంది గైర్హాజరయ్యారన్నారు. నేడు ఆదివారం టైలరింగ్ అండ్ ఎంబ్రాయిడరీ పరీక్షలు రాసే అభ్యర్థులు తమ సొంత కుట్టు మిషన్ దానికి సంబంధించిన వస్తువులతో హాజరుకావాలన్నారు.

కిడ్నాప్ యత్నం ఒట్టిమాటే..

● వదంతులు నమ్మొద్దు: ఎస్సై ఉపేందర్



బయ్యారం: బడికి వెళ్లనంటే తల్లి బలవంతంగా బడికి పంపుతుందనే ఆందోళనతో ఆరో తరగతి విద్యార్థిని తనను కిడ్నాప్ చేయబోయారని శనివారం చేసిన ప్రచారం స్థానికంగా కలవరం సృష్టించింది. విద్యార్థిని ఆరోపణ ఆధారంగా పూర్తి స్థాయిలో విచారణ నిర్వహించిన ఎస్సై ఉపేందర్ కిడ్నాప్ యత్నం ఒట్టిమాటేనని నిర్ధారించారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. బయ్యారం మండలం జగ్గుతండాకు చెందిన ముద్దంగుల పగడయ్య చిన్నకుమార్తె బయ్యారం బాలికోన్నత పాఠశాలలో ఆరో తరగతి చదువుతోంది. శనివారం ఉదయం బడికి వెళ్లాలని తల్లి స్వరూప చిన్నకుమార్తెకు తెలిపింది. కుమార్తె బడికి వెళ్లననడంతో తన బావ కుమార్తెను ఇచ్చి సైకిల్‌పై బడికి పంపించింది. సైకిల్‌పై బడికి వెళ్తున్న సమయంలో మార్గమధ్యలో తను నడుచుకుంటూ వెళ్తానని చెప్పి సైకిల్ దిగి కొంత దూరం వెళ్లింది. అనంతరం తనను ఎవరో కిడ్నాప్ చేయబోయారని కేకలు వేయగా చుట్టుపక్కల వారు వచ్చే సరికి అక్కడ ఎవరూ కనపడలేదు. బాలిక చెప్పిన మాటలను నిజమని భావించడంతో కిడ్నాప్ ఉదాంతం వైరల్‌గా మారింది. సాయంత్రం బాలిక అసలు విషయం తెలపడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. కాగా ఈ విషయంపై బయ్యారం ఎస్సై ఉపేందర్ విలేకరులతో మాట్లాడుతూ.. మండలంలో కిడ్నాపర్లు సంచరిస్తున్నట్లు వస్తున్న వార్తలు ఎవరూ నమ్మొద్దన్నారు.

జనంలో నుంచి వనంలోకి..



గూడూరు: సమ్మక్కను సూర్యుడిగుట్టకు తీసుకెళ్తున్న పూజారులు



గూడూరు: సారలమ్మను మట్టివాడకు తీసుకెళ్తున్న పూజారులు

గూడూరు: మండలంలోని దామవరవంచ సమీప చింతలగట్టు వట్టివాగు, ఏపూరు సమీప పాకాల వాగు ఒడ్డున గల గద్దెలపై పూజలందుకున్న గోవిందరాజు, పగిడిద్దరాజు, నాగులమ్మ, సారలమ్మ, సమ్మక్క వనదేవతలు శనివారం జనంలో నుంచి వనంలోకి తరలివెళ్లారు. చింతలగట్టు నుంచి నాగులమ్మను గోపాలపురం, జంపన్నను గొరిమెల, పగిడిద్దరాజును జగన్నాయకులగూడెం, సారలమ్మను మట్టివాడ, సమ్మక్కను సూర్యుడిగుట్టకు సంప్రదాయం ప్రకారం ప్రధాన పూజారి దారం సిద్దు, కమిటీ అధ్యక్షుడు పడిగె నాగయ్య బృందం డోలు చప్పుళ్ల నడుమ వనాలకు సాగనంపారు. మళ్లీ రెండు సంవత్సరాలకు తిరిగిరా తల్లులారా.. జనాలను చల్లంగా చూడమని శివసత్తులు పూనకం ఊగారు. ఇదే విధంగా గబ్బిలాలమడుగు గద్దెలపై కొలువుదీరిన సమ్మక్క, సారలమ్మను వనాలకు కమిటీ అధ్యక్షుడు అర్రెం వీరస్వామి బృందం సాగనంపారు.



గూడూరు: నాగులమ్మను గోపాలపురం తీసుకెళ్తున్న పూజారులు



బయ్యారం: అమ్మవార్లను దర్శించుకుంటున్న జెడ్పీ చైర్‌పర్సన్ బిందు

బయ్యారం: మండలంలోని గంధంపల్లిలోని సమ్మక్క–సారక్క ఆలయంలో గద్దెపై చేరిన దేవతలను శనివారం జెడ్పీ చైర్‌పర్సన్ బిందు దర్శించుకున్నారు.

వైభవంగా బొడ్రాయి వార్షికోత్సవం

మహబూబాబాద్ రూరల్: పట్టణంలో కొలువుదీరిన గ్రామ దేవత బొడ్రాయి వార్షికోత్సవం శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా ప్రత్యేకంగా యాగశాల నిర్మించగా బ్రాహ్మణోత్తములు బ్రహ్మశ్రీ తాటిపాముల నరసింహమూర్తి, రంగావఝుల సుధాకరశాస్త్రి, దుర్గాప్రసాద్, కౌశిక్ శర్మ వేద మంత్రాలతో విఘ్నేశ్వర పూజ, గోపూజ, స్వస్తి వాచనం, స్థల శుద్ధి, మంటప ఆరాధన, మూలమంత్ర, దుర్గా హవనం, ప్రదోష పూజలు జరిపారు. ముఖ్య అతిథిలుగా ఎమ్మెల్యే మురళీనాయక్, ఉమా దంపతులు, మున్సిపల్ చైర్మన్, కమిటీ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి, డాక్టర్ సౌజన్య దంపతులు, డీసీసీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి పూజా కార్యక్రమాల్లో పాల్గొని యాగశాలలో పూజలు నిర్వహించి బొడ్రాయికి జలాభిషేకం చేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు పర్కాల శ్రీనివాస్ రెడ్డి, ఘనపురపు అంజయ్య, సుభాషిణి, మాలె నాగేశ్వర్ రావు, ఎడ్ల వేణుమాధవ్, ఎడ్ల రమేష్, పిల్లి సుధాకర్, ఆకుల హరిప్రసాద్, బొడ్డుపెల్లి ఉపేంద్రం, బెల్లంకొండ శ్రీనివాస్, జంగాల సదాశివుడు, పోతురాజు రాజు, భూక్య శ్రీను, అనుమాల వెంకటేశ్వర్లు, కర్పూరపు గోపి, ఆకుల నవీన్, తునగర్ ఈశ్వర్, గోనె శ్యాంరావు, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి చుక్కల ఉదయచందర్, సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి, సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారథిరెడ్డి పాల్గొన్నారు. మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాం నాయక్, ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ ఆదివాసీ విభాగం వైస్ చైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.



జలాభిషేకానికి వెళ్తున్న ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు, మున్సిపల్ చైర్మన్



జలాభిషేకానికి వెళ్తున్న ఎంపీ కవిత

ఎంపీ కవిత జలాభిషేకం

ఎంపీ మాలోత్ కవిత, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకురాలు కటికనేని హరిత శనివారం రాత్రి బొడ్రాయి తల్లిని దర్శించుకుని జలాభిషేకం పూజలు నిర్వహించారు.

రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి

నెహ్రూసెంటర్: రైతు వ్యతిరేక నల్లచట్టాలను రద్దు చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పర్వత కోటేష్, హలావత్ లింగన్న అన్నారు. జిల్లా కేంద్రంలోని వివేకానంద సెంటర్‌లో ఫిబ్రవరి 24ను బ్లాక్‌డేగా పాటిస్తూ రైతులపై కాల్పులు నిరసిస్తూ.. శనివారం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో నాయకులు పులిగిల్ల బాలమల్లు, దేవేందర్, హుస్సేన్, అమీర్, చైతన్య, కాటంరాజు, వేణు, సుధాకర్, మధు, విజయ్ పాల్గొన్నారు.

బయ్యారం: రైతులకు వ్యతిరేకంగా కేంద్రంలోని మోదీ ప్రభుత్వం వ్యవహరిస్తుందని అఖిలపక్ష రైతు సంఘాల నాయకులు ఆరోపించారు. పంజాబ్, హర్యానా సరిహద్దుల్లో రైతులపై జరిపిన కాల్పులను నిరసిస్తూ రైతుసంఘాలు ఇచ్చిన బ్లాక్‌డే పిలుపులో భాగంగా శనివారం బయ్యారంలో ఆందోళన నిర్వహించారు. కార్యక్రమంలో అఖిలపక్ష రైతుసంఘాల నాయకులు వెంకటేశ్వర్లు, రాజన్న, భిక్షం, సత్యనారాయణ, మధు, వీరభద్రం, మురళి, చంటి, మోహన్, వెంకన్న, హుస్సేన్, తేజ, తదితరులు పాల్గొన్నారు.



నెహ్రూసెంటర్: దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

మరిపెడ: మోదీ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వమని సీఐటీయూ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కొండ ఉప్పలయ్య అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. బీజేపీ కేంద్ర ప్రభుత్వం, హర్యానా ప్రభుత్వాలు యువ రైతు శుభకరన్ సింగ్‌ను హత్యచేశాయని ఆరోపించారు. ఆయన కుటుంబానికి రూ.కోటి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వెంకన్న, సైదులు, నాగయ్య, మైసయ్య, ఎర్ర వెంకన్న, రాములు, జిన్నా రాములు, రవి, జంపయ్య, గురువయ్య పాల్గొన్నారు.

మార్చి 3నుంచి 'పల్స్‌పోలియో'

మహబూబాబాద్: పల్స్ పోలియో కార్యక్రమాన్ని సమన్వయంతో విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా వైద్యశాఖ ఆధ్వర్యంలో మార్చి 3న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతానికి సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఐదు సంవత్సరాలలోపు 62,071 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. బస్టాండ్, రైల్వే స్టేషన్ తదితర ప్రధాన కేంద్రాల్లో పోలియో చుక్కలు వేసేందుకు సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ రమాదేవి, డీఎంహెచ్‌ఓ అంబరీష, మున్సిపల్ కమిషనర్ నోముల రవీందర్, విద్యా శాఖ ఏసీఈ మందుల శ్రీరాములు, అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

భార్యను హత్య చేసిన భర్త



పిట్టల వెంకటమ్మ (ఫైల్)

గూడూరు: మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని అప్పరాజపల్లిలో తాగిన మైకంలో ఓ వ్యక్తి తన భార్యను గొంతు నులిమి హత్య చేశాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పిట్టల వెంకటమ్మ(58) భర్త కనకమల్లు దంపతులకు ఇద్దరు కుమారులు, కుమార్తె. కుమారులు హైదరాబాద్‌లో ఉంటున్నారు. అప్పరాజపల్లిలో ఉంటున్న వెంకటమ్మ, కనకమల్లు తరచూ గొడవపడుతుండేవారు. శుక్రవారం మండలంలోని దామరవంచ సమీప చింతలగట్టు సమ్మక్క –సారలమ్మ జాతరకు వెళ్లి వచ్చిన వెంకటమ్మతో భర్త కనకమల్లు డబ్బుల విషయంలో గొడవపడ్డాడు. రాత్రి 10 గంటల సమయంలో వెంకటమ్మ పడుకొని ఉండగా, కనకమల్లు ఆమె గొంతు నులిమి చంపాడు. ఆ తర్వాత ఆమె శవాన్ని ఇంటి ముందర మంచంపై పడుకోబెట్టి పరారయ్యాడు. ఇంటి ముందర మంచంపై పడి ఉన్న వెంకటమ్మను ఉదయం చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. కుమారుడు పిట్టల వెంకన్న ఫిర్యాదు మేరకు కనకమల్లుపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

ఫారెస్ట్ బీట్ ఆఫీసర్‌పై దాడి

గూడూరు: పోడు భూముల్లో అక్రమంగా బావులు తవ్వుతున్న పనులు నిలిపేసినందుకు తనపై ఓ వ్యక్తి దాడి చేసి కొట్టాడని ఫారెస్టు బీట్ ఆఫీసర్ ఫిర్యాదు మేరకు శనివారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై నగేష్ తెలిపారు. వివరాలిలా ఉన్నాయి.. మహబూబాబాద్ ఫారెస్టు రేంజ్ నాగారం సెక్షన్ పరిధిలోని గూడూరు మండలం గాజులగట్టు బీట్‌లోని పోడు భూముల్లో రిపోర్టర్ అని చెప్పుకునే బోడ రాజు అనే వ్యక్తి అక్రమంగా బావులు తవ్విస్తున్నాడు. ఈ విషయం తెలుసుకున్న సెక్షన్ ఫారెస్టు బీట్ ఆఫీసర్ తేజావత్ రమేష్ బావులు తవ్వే పనులను నిలిపివేశాడు. దీంతో బోడ రాజు తనపై దాడి చేసి తీవ్రంగా కొట్టాడని ఫారెస్టు బీట్ ఆఫీసర్ రమేష్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో బోడ రాజుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

27న డోర్నకల్‌లో బీజేపీ సంకల్ప యాత్ర

కురవి/మరిపెడ: ఈనెల 27న డోర్నకల్‌లో జరిగే బీజేపీ విజయసంకల్ప యాత్రను విజయవంతం చేయాలని బీజేపీ మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఎస్‌కె.రహమాన్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలో బీజేపీ సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలో నరేంద్ర మోదీ నాయకత్వంలో బీజేపీ విజయం సాధించాలని తెలిపారు. సంకల్ప యాత్రను విజయవంతం చేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మారపు వెంకన్న, మండల అధ్యక్షుడు బుడిగె భద్రసేనాగౌడ్, పెంటయ్య, నగేష్, కిషన్, మధుగౌడ్, రామకృష్ణ, వీరన్న పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రహమాన్

లక్ష్మీనర్సింహస్వామి కల్యాణం

కురవి: మండలంలోని నేరడ గ్రామంలో శనివారం మాఘమాసం పౌర్ణమిని పురస్కరించుకుని అంగరంగ వైభవంగా అత్యంత భక్తిశ్రద్ధలతో లక్ష్మీనర్సింహస్వామి కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రధాన అర్చకులు సుధాకరచారి, తుమ్మనపల్లి మహేశ్వరాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించగా కల్యాణ వేదికపై సుధాకర్‌శాస్త్రీ–కళావతి కూర్చొని నిర్వహించారు.



మహిళా సంఘాలు ఆర్థికంగా ఎదగాలి



పురుషోత్తంను సన్మానిస్తున్న ఐకేపీ సిబ్బంది

డోర్నకల్: స్వయం సహాయక సంఘాలు ఆర్థికంగా ఎదగాలని డీఆర్‌డీఓ పీడీ పురుషోత్తం కోరారు. స్థానిక ఐకేపీ కార్యాలయంలో శనివారం స్వయం సహాయక సంఘాల ప్రతినిధులుతో నిర్వహించిన సమావేశంలో పీడీ మాట్లాడుతూ.. స్వయం సహాయక సంఘాలు ఆర్థికంగా బలపడేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయని తెలిపారు. పీడీగా బాధ్యతలు స్వీకరించి మొదటిసారి డోర్నకల్‌కు వచ్చిన పురుషోత్తంను ఐకేపీ సిబ్బంది ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో స్త్రీనిధి అధికారి మధుసూదన్, మేనేజర్ మారుతి, డీపీఎం పాల్, ఎస్‌బీఎం రవికుమార్, ఏపీఎం శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలి రూ.600 చెల్లించాలి

డోర్నకల్: ఉపాధి హామీ చట్టాన్ని సమగ్రంగా అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఉప్పనపల్లి శ్రీనివాసరావు కోరారు. మండలంలోని అమ్మపాలెం గ్రామంలో శనివారం ఉపాధి పనులు పరిశీలించాడు. ఉపాధి కూలీలకు రోజుకు రూ.600 కూలి చెల్లించాలని కోరాడు. అనంతరం సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించాడు.

సంక్షిప్త సమాచారం

ప్రపంచ ప్రింటర్స్ డే వేడుకలు

మహబూబాబాద్ రూరల్: అక్షరానికి రూపం ఇచ్చిన సర్ జోహన్నస్ గుటెన్ బర్గ్ పుట్టిన రోజును పురస్కరించుకుని 'ప్రపంచ ప్రింటర్స్ డే వేడుకలు ముద్రణ రంగంలోని సభ్యులు, వర్కర్ల సమక్షంలో శనివారం నిర్వహించారు. అనంతరం నక్క నాగార్జున అధ్యక్షతన మహబూబాబాద్ ప్రింటర్స్ సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

నర్సింహులపేట: రాష్ట్రం పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం తహసీల్దార్ సీహెచ్.నాగరాజు మండలంలోని రామన్నగూడెం, బొజ్జన్నపేట, కౌసల్యదేవిపల్లి, ముంగిమడగు, పకీరతండా, జయపురం గ్రామాల్లోని పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి వసతులను పరిశీలించారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

కేసముద్రం: మండలంలోని తావుర్యాతండా జీపీ శివారు దుబ్బతండాలో ఎన్‌ఆర్ ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్డు పనులను శనివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్, బండారు దయాకర్, గుగులోతు రాము, మంగమ్మ పాల్గొన్నారు.

ఆరో తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు

కురవి: తెలంగాణ రాష్ట్రంలో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో 6వ తరగతిలో 2024–25 విద్యా సంవత్సరంలో ప్రవేశాల కోసం అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సీరోలు పాఠశాల ప్రిన్సిపాల్ చైతన్య శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకునేందుకు మార్చి 22వ తేదీ వరకు సమర్పించాలని తెలిపారు. పరీక్ష ఏప్రిల్ 21వ తేదీన ఉంటుందన్నారు.

ఎంపీ పరామర్శ

డోర్నకల్: డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలో అనారోగ్యంతో బాధపడుతున్న పలువురు ప్రముఖులను శనివారం ఎంపీ మాలోత్ కవిత పరామర్శించారు. అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్న మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కత్తెరసాల విద్యాసాగర్, కౌన్సిలర్ బోడా అమలాహరిలాల్, బీఆర్‌ఎస్ నాయకులు సలీమ్‌లను వేర్వేరుగా ఎంపీ పరామర్శించారు. ఎంపీ వెంట బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నున్నా రమణ, పీఏసీఎస్ చైర్మన్ బిక్షంరెడ్డి, కౌన్సిలర్లు పోటు జనార్దన్, మోనికాయశోధర్ ఉన్నారు.

అనంతాద్రీశుడికి విశేష అలంకరణ

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అనంతాద్రి స్వయంభూ జగన్నాథ వేంకటేశ్వర స్వామివారి దేవాలయంలో శనివారం అనంతాద్రీశుడికి విశేష అలంకరణ జరిపారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకుడు గొడవర్తి చక్రధరాచార్యులు, శ్రవణకుమారాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఎన్నికల బరిలో ఉంటా..

కురవి: పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ ఎంపీ స్థానంలో బరిలో ఉంటానని కాంగ్రెస్ పార్టీ నాయకుడు శంకర్‌నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని భద్రకాళీ సమేత శ్రీవీరభద్ర స్వామిని దర్శించుకున్నారు. అనంతరం సమావేశంలో పాల్గొని మాట్లాడారు.

దరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్ అర్బన్: హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ బేగంపేటలో 2024–25 విద్యాసంవత్సరానికి అర్హులైన ఎస్సీ విద్యార్థుల నుంచి ఒకటో తరగతిలో ప్రవేశాలకు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఇన్‌చార్జ్ అధికారి ఆర్. బాలరాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు 2017 నుంచి 2018 సంవత్సరం మధ్య జన్మించి ఉండాలని, కులం, ఆదాయం, నివాసం, జనన ధ్రువీకరణ పత్రంతో పాటు తెల్ల రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, పాస్ ఫొటోలతో ఈనెల26 నుంచి మార్చి 12వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోని జిరాక్స్ పత్రాలు కలెక్టరేట్‌లోని జిల్లా షెడ్యూల్డ్ కులాల కార్యాలయంలో అందజేయన్నారు.

కల్యాణ మహోత్సవం

గార్ల: గార్లలోని తిరుపతమ్మ దేవాలయంలో గోపయ్య సమేత తిరుపతమ్మ కల్యాణ మహోత్సవంను శనివారం రాత్రి అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణం సందర్భంగా పీఠలపై శీలంశెట్టి రాంభద్రయ్య సుభద్ర, శీలంశెట్టి నవీన్‌కుమార్ కీర్తి, బొమ్మిడి గోపి మానస దంపతులు కూర్చున్నారు.